# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



న్యూపటేల్ నగర్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్న కాలేరు వెంకటేశ్

## ● ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

గోల్నాక/ కాచిగూడ, నవంబర్ 22 : అంబర్‌పేట నియోజకవర్గంలో 15 ఏండ్లలో లేని అభివృద్ధి ఐదేండ్లలో చేసి చూపించామని బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. కళ్ల ముందు ఉన్న అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో న్యూపటేల్ నగర్, చెనారెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలసి ప్రచారం నిర్వహించారు. వందలాది మంది పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. కాలేరుకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపిస్తూ తమ మద్దతు ప్రకటించారు.



చెన్నారెడ్డినగర్‌లో కాలేరుకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



దేవాలయంలో పూజలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్

**Format C-1**
**(for Candidate to publish in Newspapers, TV)**
**Declaration about Criminal Cases**
(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of the candidate: **K. VENKATESHAM** H.No. 2-3-18/12 TULASI-NAGAR COLONY, GOLNAKA,AMBERPET, HYDERABAD
Name of political party: **"BHARAT RASHTRA SAMITHI"**
(Independent candidate should write "Independent" here)
Name of Election: **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
*Name of Constituency: **59 – AMBERPET**
**I K. VENKATESHAM** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of the Court | Case No and dated | Status of Case (s) | Section (s) of Acts Concerned and brief description of offence |
|---|---|---|---|---|
| 1. | Not yet allotted | FIR No 251/2023 PS Kacheguda, Hyderabad, Date: 12/10/2023 | Pending | U/s 188,171-E of IPC and sec 3 r/w 7 of Religious institutions (Prevention of Misuse) Act 1998. Alleged that on 12-10-2023 one meeting organized at AKM High School, Kachiguda, Hyderabad. Arranged Food in which I have attended the meeting violating the model code of conduct. My name reported as A3 in the complaint. |
| NIL | NIL | NIL | NIL | NIL |
| NIL | NIL | NIL | NIL | NIL |

**(B) Details about cases of conviction for criminal Cases**

| Sl. No. | Name of the Court & date(s) of order (s) | Description of offence(s) & Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| N/A | N/A | N/A | N/A |

* In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in the place of name of constituency

Sd/- **K. VENKATESHAM,**
Signature of Candidate

## సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



గోల్నాక రజక సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న కాలేరు వెంకటేశ్

గోల్నాక, నవంబర్ 22 : సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్ ఎస్ కే ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నవయువక రజక సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రజకుల సంక్షేమం కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అంబర్‌పేటలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నవయువక రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాలేరు వెంకటేశ్‌కు పద్మశాలి సంఘం మద్దతు



మీడియాతో మాట్లాడుతున్న గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు తదితరులు

అంబర్‌పేట, నవంబర్ 22 : అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు ఈ ఎన్నికల్లో తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిందని గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు, అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, ఉపాధ్యక్షులు ఎల్.అంజయ్య, కుందెన సంత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి బి.అశోక్‌కుమార్, కార్యదర్శి గందమల్ల శ్రీనివాస్, గంగిశెట్టి మల్లేశ్, ఆవుల రాములు, డివిజన్ అధ్యక్షులు పెద్ద బొమ్మ దామోదర్ మాట్లాడారు.

## 458 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోల్

అంబర్‌పేట, నవంబర్ 22 : అంబర్‌పేట నియోజకవర్గానికి సంబంధించి రెండు రోజులుగా నడుస్తున్న పోలీస్‌ల పోస్టల్ బ్యాలెట్‌లో 458 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 587 ఓట్లు ఉండగా, అందులో మొదటి రోజు మంగళవారం 242 ఓట్లు, రెండో రోజు బుధవారం 216 ఓట్లు పోలయ్యాయి. అంబర్‌పేటలోని సీపీఎల్ పోలీసు క్లబ్ హౌస్‌లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు యతీంద్ర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యాలు సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ కె.శంకర్‌రెడ్డి, ఏఆర్వో మారుతి దివాకర్ పాల్గొన్నారు.

## కాలేరు వెంకటేశ్‌కు ఎస్ఎఫ్ఐ మద్దతు

కాచిగూడ, నవంబర్ 22: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి మంత్రి కేటీఆర్ వందలాది విదేశీ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, బీఆర్ఎస్ పార్టీని పరుగులు పెట్టిస్తున్నారని అంబర్‌పేట ఎస్ఎఫ్ఐ కార్యదర్శి పి. నాగేందర్ అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం ఎస్ఎఫ్ఐ కమిటీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించడానికి అంబర్‌పేట ఎస్ఎఫ్ఐ యువత ఇంటింటికీ ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందుకు ప్రజలు బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని అన్నారు. తెలంగాణ రా ష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల పరిపాలన కొనసాగుందన్నారు. ఈ కార్యక్రమంలో మణికంఠ, అధ్యక్షుడు వేమన, ఆన్వేశ్, శివ, గణేశ్, శ్రీరామ్, ప్రణీత్, దాసు, శేఖర్, చుచిత పాల్గొన్నారు.

## నీతి,నిజాయితీలతో కూడిన విద్యను అందిపుచ్చుకోవాలి



నీతి, నిజాయితీలతో కూడిన విద్యను ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని అవంతి విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. ప్రియాంక అన్నారు. అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఉమంగ్-2023 పేరుతో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ప్రొఫెసర్ బి.శ్రీనగేశ్, సీఏ పంకజ్ త్రివేది, సౌమ్యారెడ్డి, అవంతి కళాశాల హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, డైరెక్టర్ వెంకట్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీరసోమయ్య తదితరులు పాల్గొన్నారు. **– కాచిగూడ, నవంబర్ 22**